# ఉద్యమ కెరటం

www.udyamakeratam.com

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com



10.4.2025
గురువారం Thursday

సంపుటి (Volume): 1
సంచిక (Issue) : 320

పేజీలు : 10
Pages : 10

వెల: 5
RNI: TELTEL12329

Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy




పెట్రోల్ ధరలతో కేంద్రం

## ఆర్థిక దోపిడీ

- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ

03

ఎన్నికల హామీలు

## అటకెక్కించారు



- కేసీఆర్‌ది సాగుబాష.. రేవంత్‌ది చావు భాష
- హరీష్ రావు

03



02

బిసి గురుకుల విద్యార్థులకు

## సెయిలింగ్ శిక్షణ

సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి

ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



మోడీని తప్పిస్తేనే

# దేశానికి మోక్షం

ప్రధానితో దేశానికి తీవ్ర నష్టం

- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 9 :** ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా

మిగతా 2 లో





దేశానికి ఆదర్శం

తెలంగాణ

## కులగణన

- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్

02

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పెట
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

02



సీనియర్ ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌కు

## ఊరట

- తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు

.. 2లో



04

ఉగ్ర సవాళ్లకు జైనమత

## విలువలే సమాధానం

దేశంలో జైనానిది విడదీయలేని బంధం

మహావీర్ జయంతిలో ప్రధాని మోడీ



04

సవాళ్లకు అనుగుణంగా

## సన్నద్ధం

- డీజీపీ జితేందర్ వెల్లడి



02

మూడ్రోజులు

## వర్షాలు

- వాతావరణ విభాగం ప్రకటన

మంచు కుటుంబంలో

# ముదురుతున్న వివాదం

- జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు
- ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు
- ఆస్తి పంచాయితీ కాదంటున్న మనోజ్

02







04

విభజన సమస్యలపై

## కేంద్రం దృష్టి

- ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు

# మోడీని తప్పిస్తేనే దేశానికి మోక్షం

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో



కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.







## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

**జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు**

**ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు**

**ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్**

**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ–పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడెక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ–గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు– గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు–చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 9:** సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ– ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

## మాజీ గవర్నర్‌కు పితృ వియోగం

**సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి**





**హైదరాబాద్, ఏప్రిల్ 9:** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి, తమిళనాడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళసైకి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

**కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం**

**వారి వాటా వారికి దక్కడంలో అవకాశం**

**అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి**

**రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్**

**అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్**



**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణలో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్‌ఎస్‌ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ శిక్షణ

**హైదరాబాద్, ఏప్రిల్ 9:** విద్యార్థుల్లో చదువుతో పాటు వారి ఆసక్తిని గమనించి అనుగుణంగా అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చు–రుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆద్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు అర్హత సాధిస్తారు. బేసిక్ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు– వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీ–ల్లో పాల్గొన్నే నైపుణ్యం వస్తుంది. 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 14 ఏండ్ల లోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని ఈ శిక్షణకు ఎంపిక చేశామని, బాలురు 32, బాలికలు 19మంది శిక్షణకు హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 11 తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, బేసిక్ శిక్షణ పూర్తి చేసిన వారిలో బెస్ట్ అనిపించిన వారికి నెక్ట్స్ లెవల్ ట్రైనింగ్ ఉంటుదని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.



## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

**ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి**


**ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి**

**బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష**

**అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ– (ఏఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధితప్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ య–ువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు–లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3–4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## మూడ్రోజుల పాటు వర్షాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 9:** భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40–50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు–సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు– ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షణ రక్షిత
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
గురువారం
10 ఏప్రిల్ 2025


# ఎన్నికల హామీలు అటకెక్కించారు



- ఒక్కహామీ అమలు చేయలేక చతికిల
- కేసీఆర్‌ది సాగుభాష.. రేవంత్‌ది చావు భాష
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

సంగారెడ్డి, ఏప్రిల్ 9 : కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయి-ంపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయి-ంపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు-పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు-సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు- పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

# దేశీయంగా సంస్కరణలకు ఇదే సమయం


**ట్రంప్-చైనా సుంకాల నేపథ్యంలోజాగ్రత్తగా ఉండాలి**

**పెట్టుబడులు ఆకర్షంచేలా వ్యవహరించాలి**

**మాజీ ఆర్‌బిఐ గవర్నర్ రఘురామ రాజన్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రస్తుతం అమెరికా-చైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధి పొందుతుందన్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలని అన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా .. టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి.. వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అవకాశాలుగా భావించి భారత్ నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా దేశీయంగా సంస్కరణలను చేపట్టాలని చెప్పారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు- ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు. బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు-ఉన్నా.. బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి.. ఫెడ్ వడ్డీరేట్లు- తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో.. సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే.. అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టు-బడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతోపాటు-.. పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.భారత్‌కు సేవారంగ ఎగుమతులకు మాత్రం టారిఫ్‌ల సెగ తాకలేదని చెప్పాలని రాజన్ వివరించారు. ఇటీ-వల కాలంలో దేశంలో సేవారంగ ఎగుమతులు తయారీ రంగాన్ని దాటేశాయన్నారు. ఇక అమెరికా టారిఫ్‌లు భారత్‌లో ద్రవ్యోల్బణ నియంత్రణకు కూడా ఉపయోగపడే అవకాశాలున్నాయని చెప్పారు. భారత ఎగుమతులు తూర్పు ఆసియా వంటి మార్కెట్ల వైపు చూస్తాయని.. అదే సమయంలో దేశీయ మార్కెట్లు- కూడా వాటిని ఆకర్షిస్తాయని చెప్పారు. ఇక చైనా ఉత్పత్తులకు అమెరికాలో ప్రవేశం కష్టం కావడంతో.. భారత్ వైపు మళ్లే అవకాశం ఉన్నట్లు-వెల్లడించారు. ఇక టారిఫ్‌లు ఇలానే కొనసాగితే మాత్రం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం ఉందని రాజన్ అంచనా వేశారు.



# యూపీ సీఎంతో కన్నప్ప బృందం

**జూన్ 27న కన్నప్పను రిలీజ్ ప్రకటించిన మంచు**

**లక్నో,ఏప్రిల్9 :** మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప కొత్త సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 25కు రావాల్సిన మూవీని వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త రిలీజ్ డేట్ పై సస్పెన్స్ నెలకొంది. తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను మంచు మోహన్ బాబు, విష్ణు, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం యోగికి శ్రీరాముడి ప్రతిమ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు కన్నప్ప కొత్త రిలీజ్ డేట్ ను కూడా ప్రకటించారు. ఈ రిలీజ్ డేట్ పోస్టర్ ను సీఎం యోగి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జూన్ 27న కన్నప్పను రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే ప్రమోషన్లు పెంచుతామన్నారు. దీంతో ఈ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఓ వైపు మంచు మనోజ్ జల్ పల్లిలోని ఇంటి వద్ద ధర్నా చేస్తున్నాడు. తన వస్తువులు అన్నీ విష్ణు ఎత్తుకెళ్లాడు అంటూ కేసు కూడా పెట్టాడు. ప్రెస్ మీట్ పెట్టి విష్ణుపై చాలా ఆరోపణలు చేస్తున్నాడు. అటు- మనోజ్ అంత రచ్చ చేస్తున్న -టైమ్ లోనే.. ఇటు- విష్ణు కన్నప్ప రిలీజ్ డేట్ ను ప్రకటించారు. కన్నప్ప సినిమాలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో పాటు- అక్షయ్ కుమార్, కాజల్ నటించడంతో భారీ హైప్ క్రియేట్ అయింది. ఇందులో కన్నప్ప పాత్రలో విష్ణు నటించారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ ఆకట్టు-కున్నాయి. ఏప్రిల్ 25కే రావాల్సిన సినిమాను.. వీఎఫ్ ఎక్స్ పనుల వల్ల వాయిదా వేసినట్టు- విష్ణు తెలిపారు.

# ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు

**70వేల లడ్డూలను సిద్ధం చేసిన టిటిడి**

**తిరుమల, ఏప్రిల్ 9:** కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రామచంద్రుడి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. వీటిని ఒంటిమిట్ట తరలిస్తున్నారు. ఇకపోతే ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మంచినీరు తదితర ఏర్పాట్లు చేశారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

**సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు**

**సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ**

**పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ**



**హైదరాబాద్, ఏప్రిల్ 9:** పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు.

## వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ


జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ పాలన

**కాళేశ్వరం వృథా ప్రాజెక్ట్ అంటూ దుష్ప్రచారం**

**ప్రభుత్వ తీరుతో నష్టపోతున్న రైతులు**

**మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శలు**



**నిజామాబాద్, ఏప్రిల్ 9:** రైతు సంక్షేమం కోసం కేసీఆర్ అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని నిజామాబాద్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘతన కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. అయితే ఇవేవీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ముందుకు సాగడంతో దౌర్భాగ్యం నెలకొందని అన్నారు. బుధవారం నాడిక్కడ మాట్లాడుతూ..రైతులను ఆదుకునేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. ధాన్యం పండించిన రైతులను ఆదుకోని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమకార్యక్రమాల వల్ల ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. కానీ ఇప్పుడు పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాళేశ్వరంను వృథా ప్రాజెక్టుగా చూపి పబ్బం గడుపుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రెలు పంపిణీ చేశారన్నారు. చేపల పెంపకంతో మత్స్యకారులను ఆదుకున్నామని అన్నారు. ఇలా కులవృత్తులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్‌దని అన్నారు.అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేసి అమలు చేశారని వివరించారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి వివిధ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించారని అన్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com



## సంపాదకీయం




# వడ్డీలు.. పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి!

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమనినించాల్సి ఉంది.ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతొ భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పుడే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా సరిపోకపోతే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని పాలకులు, వారికి సలహాలు ఇస్తున్న మేధావులు గుర్తించాలి.

# విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

**ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: విభజన సమస్యలకు మెల్లగా పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆయా సమస్యలపై కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక అంశాలపై చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు- విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల పక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

# ఉగ్ర సవాళ్లకు జైనమత విలువలే సమాధానం

**దేశంలో జైనానిది విడదీయలేని బంధం**

**మహావీర్ జయంతిలో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 :** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్‌లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులు

**కేంద్ర కేబినేట్ ఆమోదం: అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** తిరుపతి-పాకాల-కాట్పాడి మధ్య 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఎపిలో పలు రైలు మార్గాల ఆధునీకరణకు ఆమోదం లభించిందన్నారు. రూ.1,332 కోట్లతో తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి వివరించారు. తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో పర్యాటకంగా ఎంతో అభివృద్ధి జరిగేందుకు ఆస్కారం ఉంటు-ంది. లక్షల సంఖ్యలో పర్యాటకులు వస్తారు. తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ ప్రాంతంలోనే ఉన్నాయి. తిరుపతి-వెల్లూరు మార్గం వైద్య, విద్య పరంగా ఎంతో కీలకం. తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో 400 గ్రామాల్లోని 14 లక్షల మంది జనాభాకు లబ్ధి చేకూరుతుంది. 35 లక్షల పనిదినాలు కల్పించేందుకు అవకాశం ఉంటు-ంది. ఏడాదికి 4 మిలియన్ టన్నుల సరకు రవాణాకు అవకాశం ఉంటు-ంది‘ అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

**ముంబై,ఏప్రిల్ 9 :** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

# సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

**సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి: డీజీపీ జితేందర్**

**హైదరాబాద్,ఏప్రిల్9 :** వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీషటిల్ బస్సులు అందుబాటులోకి తేవడంవంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు- జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు.

# గృహవినియోగదారులకు శుభవార్త

**మరింత తగ్గనున్న ఇఎంఐ భారం**

**ఆర్‌బిఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం**



**హైదరాబాద్, ఏప్రిల్ 9 :** రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు- తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు-పై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ ఫిబ్రవరి నెల ప్రయోజనాన్ని ఇప్పటికీ బ్యాంకులు తగ్గించకపోతే మే నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఆర్‌బిఐ వరుసగా రెండోసారి కూడా రెపో రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇలా వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాది ఇది రెండోసారి. ఫిబ్రవరి 7న కూడా 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అంతేకాదు భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఈఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగదారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఈఎంఐ తగ్గనుంది. ముఖ్యంగా 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెండు దఫాల్లో ఇప్పటివరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఈఎంఐ తగ్గుతుంది.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY




# సన్న బియ్యం పేదలకు వరం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ : సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు.బుధవారం తలమడుగు మండలం ఝరి గ్రామంలోని ఉపేందర్ యాదవ్, కౌసల్య బాయి ఇంటిలో కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేశారు. కుటుంబ సభ్యులను కలెక్టర్ సన్న బియ్యం గురించి బియ్యం ఎలా ఉన్నాయి, అన్నం రుచికరంగా ఉందా అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీ తో మా కుటుంబం సంతోషంగా ఉందని, అన్నం రుచికరంగా ఉందని, బియ్యం చాలా బాగున్నాయని , సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. కడుపునిండా భోజనం చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్టంలో ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతున్నదని, సన్న బియ్యం లభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి , ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో 356 రేషన్ షాపులకు గాను 6 లక్షల 32 వేల రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందనీ ఏప్రిల్ 1వ తేదిన ప్రారంభించి ఈ రోజు వరకు ఇప్పటి వరకు తొమ్మిది రోజులలో 70 శాతం సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 4127 మెట్రిక్ టన్నుల బియ్యం, అదనంగా కొత్తగా 14,322 మంది చేరడం జరిగిందనీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వాజిద్, సివిల్ సప్లై మేనేజర్ సుధా, తహాషిల్దార్ రాజ్ మోహన్, డిఆర్డిఓ రవిందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ**

**గిరిజనులతో సహపంక్తి భోజనాలు**



**ఉద్యమ కెరటం, తాండూర్:** సన్నబియ్యాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. బుధవారం రోజున తాండూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో నూతన రేషన్ షాపును ప్రారంభించి గిరిజనులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గిరిజనుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, మాజీ ప్రజా ప్రతినిధుల అభ్యర్థన మేరకు నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పల్లెలకు ప్రతినెల ఇక్కడే రేషన్ సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యాన్ని ఎవరు అమ్ముకోవద్దని అలా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అధికారులు, నాయకులు, గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆర్డిఓ హరికృష్ణ, తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, సిఐ కుమారస్వామి లు చిన్నారికి అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎంపీడీవో పి శ్రీనివాస్, మాదారం ఎస్సై బి సౌజన్య, గిర్దవర్ ఏ జాజోద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యాయులు పేరం శ్రీనివాస్, సింగల్ విండో మాజీ అధ్యక్షులు సూరం దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, యువజన నాయకులు పుట్ట శ్రీనివాస్, బానేష్ ,అంజి, స్థానిక నాయకులు పరుపతి రావు,గంగు, కన్నయ్య, అంగన్వాడీ టీచర్లు జమున, కరుణ, సీతాబాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** పోషణ్ అభియాన్ పోషణ పక్షం 2025లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షం ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందనీ 15 రోజుల పాటు నిర్వహించే క్రమంలో షెడ్యూల్ ప్రకారం రోజువారీగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ పక్షం 2025 పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా పోషణ పక్షం 2025 పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏప్రిల్ 08 నుంచి 22వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని అన్నారు. పోషణ్ సాంకేతికత సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకుండా చేసి, సరైన పోషణతో ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఏప్రిల్ 8 నుండి 22 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని,అంగన్ వాడి, సూపర్ వైజర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సామ్-మామ్ పిల్లలను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాల , న్యూట్రిషన్ ఫుడ్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. జిల్లాను అనీమియా ముక్త్ గా తీర్చిదిద్దేలా ప్రతి జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో అనిమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించేలా యోగా, వ్యాయామం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనంతరం పోషణ్ పక్షం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎఫ్ఎసి మిల్కా, సంబంధిత అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాంజీ గోండు స్పూర్తితో ఉద్యమిస్తాం

**ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి**



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** రాంజీ గోండు స్పూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తామని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి అన్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ విజ్ఞాన కేంద్ర ఆవరణలో మర్సకోల రాంజీ గోండ్ వర్థంతి కార్యక్రమాన్ని ఆదివాసి సేన జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి హాజరై మాట్లాడారు.బ్రిటిష్ వారిపై 1857 సిపాయిల తిరుగుబాటును ఆదర్శంగా తీసుకొని 1858 నుంచి 1859 వరకు రెండు సంవత్సరాల పాటు రాంజీ గోండ్ బ్రిటిష్ వారిపై పోరాటాన్ని కోనసాగించారని ప్రధానంగా ఆదివాసీ హక్కుల కోసం నీటికోరకు , భూమి, అటవీ ఆటవి హక్కుల కోరకు, ప్రజల వద్ద నుంచి ఆధిక మొత్తంలో శిస్తులు వాసులు చేయటానికి వ్యతిరేకంగా, సామాజిక, సంస్కృతికతను రక్షించటానికి ఆయన చేసిన పోరాటం అమోఘం అన్నారు. ఆయన ఒక ప్రణాళిక ప్రకారం తన పోరాటాన్ని కొనసాగించారు. ఆయన పోరాట విధానాన్ని అనుసరిస్తూ నేటి ప్రభుత్వాలు మన హక్కులు, చట్టాలను అమలు పరిచే విధంగా ఉద్యమాలు చేయాలన్నారు, పోరాటాల విషయంలో ఆయనను స్పూర్తి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పేందోర్ శ్రీనివాస్, ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ కుంరం దశరత్, ఆదివాసీ సేన ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోడషం లక్ష్మణ్, జిల్లా కోశాధికారి మందడి లక్ష్మన్, వేడ్మ చంపత్ రావు, ఆదివాసి సేన గుడిహత్నూర్ మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్,జన్నరం మండల అధ్యక్షులు దుర్వ యశ్వంత్, గుడిహత్నూర్ మండల కార్యదర్శి ఉయిక శ్యాంరావు, ఇంద్రవెల్లి మండల కార్యదర్శి సేడ్మకి కాశీరం, పెందోర్ గోవింద్, తోడషం రమేష్, మడవి లాల్ షావ్, సలాం జాకు, సోయం విజయ్ కుమార్,పెందోర్ ఆనిల్ కుమార్, కుమ్ర భారత్ , ఆత్రం రాజు, మడవి రాము, కేశవ్, లవాన్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు కృషి చేయాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** వైద్య సిబ్బంది మండలంలో కుష్టు వ్యాధి నివారణకు కృషి చేయాలని జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్. సాగర్ అన్నారు. ఇదివరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి లెప్రసీ సర్వే లో భాగంగా అనుమానిత లెప్రసీ రోగులను బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లెప్రసీ రోగులను ముందుగానే గుర్తుంచి వైద్య చికిత్స అందించినట్లయితే, అంగవైకల్యం రాకుండ ఉంటుందన్నారు. అదేవిదంగా కుష్టు వ్యాధి లక్షణాలు కనబడినట్లతే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎండి సద్దాం, హెచ్ఈఓ పవర్ రవీందర్, హెల్త్ మండల సుప్రవేజర్ సంతోష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

# ఏఐసీసీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరు



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి:** గుజరాత్ అహ్మదాబాద్ లోని నోవాటెల్ హొటల్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్ ఈవెంట్ సెంటర్‌లో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ కి అధ్యక్షుడిగా ఎన్నికై 100 సంత్సరాలు పూర్తయిన సందర్భంగా దాదాపు ఆరు దశాబ్ధాల తర్వాత గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ ఈ జాతీయ సమావేశాన్ని నిర్వహిస్తోంది. కాగా దేశవ్యాప్తంగా దాదాపు 2,000 మందికి పైగా పార్టీ నాయకులు ఈ సమావేశాలకు హాజరవుతున్నారు.

# రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం




**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** తాంసి మండలంలోని వడ్డాడి గ్రామం నుండి జామిడి గ్రామం వరకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి కలిసి ప్రారంభించి, మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో మత రాజకీయలు ప్రజా హక్కులను కాల రాస్తుందని అన్నారు. భారతదేశ పౌరునిగా రాజ్యాంగ పరిరక్షణకు బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కౌడాల నారాయణ మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌడాలసంతోష్, వకీ,ధనుంజయ్, రాజబలి, రామన్నయాదవ్, మంత్రి గంగారెడ్డి, వెంకన్న, బాపురెడ్డి, కేశవ రెడ్డి, సుభాష్ రెడ్డి, గడుగు గంగన్న, నవీన్, గంగాధర్, హనుమాన్లు, నరేశ్ కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకే యాత్ర

**ఉద్యమ కెరటం, నేరడిగొండ (బోథ్ ):** గడిచిన 11 సంవత్సరాల నుండి భారత రాజ్యాంగంపై వివిధ రూపాలలో దాడి జరుగుతూ రాజ్యాంగ హక్కులు హరించే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చి గుత్తాధిపత్యం ప్రదర్శించాలని మానవ హక్కులను హరించి వేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. బుధవారం బోథ్ మండల కేంద్రంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీ పూలమాలలు అర్పించి, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను, సంస్కరణల పేరిట చట్ట సవరణలు చేసి హక్కులను పొందకుండా ఉంచుతూ దేశాన్ని కులం పేరిట మతం పేరిట విభజించే విధంగా రాజకీయ ప్రేరేపిత ఉద్యమాలు చేస్తోందన్నారు. దానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ మూల సూత్రాలను కాపాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు. ఒకే దేశం ఓకే ఎన్నిక, ఒకే దేశం ఒకే చట్టం అని పేరుతో విభజన రాజకీయాలు చేస్తుందని ఎద్దేవా చేశారు.రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, సంఘ్ పరివర్ విద్వేష రాజకీయాలను ప్రజలకు విడమర్చి చెబుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, షేక్ నాజర్ అహ్మద్ , చెట్ల ఉమేష్, షేక్ షాకీర్, సుద్దుల అరుణ్, గూడూరు వంశీ రెడ్డి, రవి, గంగారెడ్డి, వి రాజశేఖర్, బండారి గంగాధర్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# యోధుడు రాంజీ గోండ్..



**ఉద్యమ కెరటం, బెజ్జూర్** మండల కేంద్రంలోని ఆదివాసి భవన్ లో బుధవారం మండల ఆదివాసుల జేఏసీ ఆధ్వర్యంలో రాంజీ గోండు వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరై మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధుడు, బ్రిటిష్ పాలకులపై దీటుగా పోరాడిన పోరాట వీరుడు రాంజీ గోండు అన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిడెం సకారం,మెస్రం రాజారాం , తలండి మోహన్ ,సోయం చిన్నయ్య , సిడెం సంతోష్ ,ఆత్రం రామన్న ,మాజీ కో ఆప్షన్ సభ్యులు భషరత్ ఖాన్,నాయకులు పుల్లూరి సతీష్, నరేందర్ గౌడ్ ,జావీద్, బిబ్బెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాగులో చెక్ డ్యాం పునర్నిర్మించాలి



**ఉద్యమ కెరటం, సిరిసిల్ల :** సిరిసిల్ల మానేరు వాగులో దెబ్బతిన్న చెక్ డ్యాంను పునర్నిర్మించాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణ సమీపంలోని మానేరు వాగులో సాయి బాబా ఆలయం సమీపంలో దెబ్బతిన్న చెక్ డ్యాంను కలెక్టర్, ఈఎన్‌సీ శంకర్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. వెంటనే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. మానేరు బ్రిడ్జి నుంచి సాయి బాబా ఆలయం వరకు మూడు కిలోమీటర్ల పొడవు కరకట్ట పునర్నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఈ.లు అమరేందర్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సలుగుపల్లిలో కాంప్లెక్స్ సమావేశం



**ఉద్యమ కెరటం, బెజ్జూరు :** మండలంలోని ఊట్ సారంగపల్లి గ్రామపంచాయతీ సల్గుపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం మొగుడ్ దగడ్, సోమిని కాంప్లెక్స్ లకు సలగుపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏసీఎమ్ఓ ఉద్దవ్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎస్సే టు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చూడాలన్నారు. పాఠశాలలోని రిజిస్టర్లను సరిగ్గా ఉంచాలని తెలిపారు. పై తరగతులకు వెళ్లే విద్యార్థులను దగ్గరలోని ఆశ్రమోన్నత పాఠశాలలో చేర్పించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. మరియు ప్రభుత్వ గిరిజన పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో కమర్ హుస్సేన్, ఎస్ఆర్పి వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూజివీడు విన్నర్‌తో రైతులకు లాభం



**ఉద్యమ కెరటం, కౌటాల:** నూజివీడు వారి విన్నర్ మొక్కజొన్నతో రైతులకు అధిక లాభం చేకూరుతుందని రైతు బదన్ శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని మొగడ దగడ్ గ్రామం లో వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు వారి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు శంకర్ మాట్లాడుతూ నూజివీడు కంపెనీ విన్నర్ మొక్కజొన్నను వాడి రైతులందరూ అధిక లాభం పొందాలని సూచించారు. అనంతరం కంపెనీ ప్రతినిధి రాజబాబు మాట్లాడుతూ విన్నర్ మొక్కజొన్న గాలివాన తట్టుకొని వేరు వ్యవస్థ కలిగి ఉంటుందని ఏక రీతిలో కండలు కలిగి ఉండి రైతులందరికీ ఎక్కువ లాభాన్ని అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది శిరీష్, విజయ్. వివిధ గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

# ముస్తఫానగర్‌లో ఐకేపీ సెంటర్ ప్రారంభం

**ఉద్యమ కెరటం, గంభీరావు పేట :** గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ గ్రామంలో మహిళా సంఘం ఆధ్వరంలో ఐకెపి సెంటర్‌కు ఏఎంసీ చైర్మన్ కే విజయలక్ష్మి, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని రైతులకు సూచించారు. ఎంతో కష్టం తో పండిస్తున్న పంటలను ఐ కేపి సెంటర్లలో తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ మారుతి రెడ్డి, స్థానిక ఎంపీడీఓ, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధి పథంలో పెసరికుంట

**ఉద్యమ కెరటం, దహెగాం :** ఆ గ్రామపంచాయతీ సంకల్పం ప్రగతి పథంలో నిలిపింది. తొమ్మిది అంశాలపై కేంద్ర బృందాల పరిశీలనలో ఉత్తమంగా నిలిచింది.ప్రస్తుత ప్రజల అవసరాలు తీర్చుకుంటూ భవిష్యత్తుతరాల అవసరాలు దెబ్బ తీయకుండ ఉండేలా అభివృద్ధి చేపట్టడమే సుస్థిర అభివృద్ధి లక్ష్యం.2022-2023 సంవత్సరంలో గ్రామపంచాయతీలు సాధించిన ప్రగతి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంగళవారం విడుదల చేసిన 'పంచాయతీ పురోగతి 'లో రాష్ట్ర వ్యాప్తంగా 25 గ్రామాలను ఎంపిక చేయగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో



## ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నిక

దహెగాం మండలం నుంచి పెసరికుంట గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీ గా ఎంపిక అవ్వడం విశేషం. పేదరిక నిర్మూలన, గ్రామపంచాయతీ లో జీవనోపాదుల పెంపు, ఆరోగ్యం,చిన్నారులకు అనుకూలమైన సౌకర్యల కల్పనా, తాగునీరు పచ్చదనం పరిశుభ్రత,మౌలిక వసతుల స్వావలంబన, సామాజిక భద్రత,సుపరిపాలన, మహిళలకు అనుకూలమైన విధానాలు.

## అన్నింట్లో పురోగతి

దహెగాం మండలం పెసరికుంట గ్రామం కేంద్ర బృందం ప్రకటించిన జాబితాలో తొలి పది స్థానాల్లో నిలిచింది.గ్రామభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.పంచాయతీ లో అన్ని మౌలిక వసతులు కల్పించారు.ఉపాధిహమి పనుల్లో పేదలకు పనులు కల్పించడం చేసేవారు. ప్రజల ఆరోగ్య సమస్యలను పరీక్షించి అవసరమైన వారికీ మందులు పంపిణి చేసేవారు.పాఠశాలలు, అంగన్వాడీలు, పారిశుధ్యం తదితర అంశాల పై కేంద్ర కమిటీ సర్వే ఆధారంగా ఎంపిక చేసింది.ఈ గ్రామంలో 229 కుటుంబాలు నివసిస్తూ ఉండగా.. ప్రతి ఇంటికి శుద్ధమైన మిషన్ భగీరథ నీరు అందుతోంది.ప్రతి నెల క్రమం తప్పకుండ గ్రామ సభలు నిర్వహించి నిధుల ఖర్చుల వివరాలను ప్రజలకు తెలియజేస్తారు.అదేవిదంగా గ్రామంలో రోజు పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు.ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని గ్రామంలో సభలు నిర్వహించి. ప్రతిజ్ఞ చేయించారు.



# మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా!





**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఉపాధ్యాయులను ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఆదేశించారు. బుధవారం రెబ్బెన మండల కేంద్రంలోని, గోలేటిలోని బాలుర ఆశ్రమ పాఠశాలలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండేలా చూడాలని సూచించారు, ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

- **సరైన మెనూ ఇవ్వకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఐటీడీఏ పిఓ**
- **ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ,వార్డెన్ , ఒక ఉద్యోగికి షోకాజ్ నోటీస్**
- **వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి**
- **ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా**

అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆశ్రమ పాఠశాల (బాలురు) గోలేటి లో ఆరో ప్లాంట్ పనిచేయకపోవడంతో పిల్లలు బోర్వెల్ నీళ్లు తాగడం పై ఆరా తీశారు. అలాగే మెనూ సక్రమంగా పాటించకపోవడంపై ఆగ్రహించారు గత మంగళవారం రోజున బ్రేక్ ఫాస్ట్ స్నాక్స్, నిన్న మజ్జిగ అందించకపోవడం , శానిటేషన్ సక్రమంగా లేకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ వార్డెన్ మోహన్ దాస్ సోకాజు నోటీసు జారీ చేశారు. ఆశ్రమ పాఠశాల (బాలురు) ఆసిఫాబాద్ లో మెనూ ప్రకారం వెజ్ బిర్యానీ పెట్టాల్సింది ఉన్న పెట్టనందున, రెండు నెలల నుండి ఆరో ప్లాంట్ పని చేయకపోవడం తమ దృష్టికి తీసుకురాకపోవడంపై ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజుర్ అయినందున ఆర్ రాజేశ్వర్ ఎస్సే హిందీ షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే వార్డెన్ డిప్యూటీ వార్డెన్ స్టాఫ్ సమయానికి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహించారు. ఆమె వెంట కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు అపెరల్ పార్క్‌లో యూనిట్ ప్రారంభం

- **హాజరుకానున్న నలుగురు మంత్రులు**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఉద్యమ కెరటం, సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ను రాష్ట్ర మంత్రులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. ఈ సందర్భంగా అపెరల్ పార్క్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 11వ తేదీన శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖల మంత్రులు పార్కులోనే టెక్స్ పోర్ట్ యూనిట్ ను ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రుల రాక సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రారంభమనంతరం సభ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా



చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ బందోబస్తు ఇతర పనులను చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రాధాబాయి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల నాయబ్ తహశీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి..

**ఉద్యమ కెరటం సిర్పూర్(టీ):** సిర్పూర్ మండలంలోని డోర్పల్లి గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్‌నాయకులు దుర్గం మధుకర్ బుధవారం బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాం బిన్ అబ్దుల్లా, నాయకులు పనసా లక్ష్మణ్, ఎల్ములే నందాజి, దుర్గం భారత్, దుర్గం వికాస్ రాజ్, షోఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మూల్యాంకనం పారదర్శకంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** పదో తరగతి పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ రగతి పరీక్షా కేంద్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించిన అనంతరం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో ఉపాధ్యాయులు సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని ఎలాంటి పక్షపాత%శీ% చూపకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితం లో పదవ తరగతి పునాది వంటిదని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రాలలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయం సందర్శించి ఆర్డిఓ శ్రీనివాసరావు తో కలిసి 163 జీ జాతీయరహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. మంచిర్యాల-వరంగల్ ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163 జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్బిటేషన్ చేసుకున్న వారికి పరిహారం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ పూజలో కేటీఆర్

### గంభీరావుపేట పెద్దమ్మ తల్లిని దర్శనం





**ఉద్యమ కెరటం, గంభీరావు పేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్)లో బుధవారం నిర్వహించిన హనుమాన్ పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , స్థానిక ఎమ్మెల్లే కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం గంభీరావు పేట మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో శ్రీ పెద్దమ్మ - పెద్ది రాజుల వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ-స్తులు బీ ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో ఆయుధ కారగారం

**సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా 17వ పోలీస్ బెటాలియన్‌లో నూతనంగా నిర్మించిన ఆయుధ కారగారాన్ని ( బెల్ ఆఫ్ ఆర్మ్స్) వర్చువల్ పద్ధతిన అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్, టీజీఎస్పీ బెటాలియన్స్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా బెటాలియన్ కు వచ్చిన డీఐజీ సన్నీకి కమాండెంట్ సురేశ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్‌లో నూతనంగా నిర్మించిన దోభీ, బార్బర్ గదులను డీఐజీ సన్నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ బెటాలియన్ అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ క్రమశిక్షణ కలిగిన ఆర్గనైజేషన్ అని తెలిపారు. బెటాలియన్ అభివృద్ధిలో అధికారులు, సిబ్బంది పాత్ర అభినందనీయమన్నారు. టీజీఎస్పీ బెటాలియన్స్ డీఐజీ సీ. సన్నీ బెటాలియన్ అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ సురేశ్ మాట్లాడుతూ అడిషనల్ డీజీపీ సూచించిన అన్ని సలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తామని తెలిపారు.

# పేదకుటుంబాలకు వెడ్మ ఫౌండేషన్ సాయం






**ఉద్యమ కెరటం,పెంబి:** పెంబి మండలం లోని మందపల్లికి చెందిన పల్లికొండ గంగాధర్ ఇటీవల మృతి చెందారు. ఆయన భార్య పల్లికొండ స్వప్న హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిశారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే తనవంతుగా ఫౌండేషన్ తరుపున రూ. 10వేలు అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### క్యాన్సర్ రోగికి..

**ఉద్యమ కెరటం,ఇంద్రవెల్లి:** ఇంద్రవెల్లి మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన అందారే అరవింద్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన హైదరాబాద్ లో ఎమ్మెల్యే నివాసంలో వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారిని కలిసారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు అరవింద్‌కు తనవంతుగా ఫౌండేషన్ తరుపున 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రి అంకాలజీ డాక్టర్లతో ఫోన్ లో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఉద్యమ కెరటం సిర్పూర్(టీ):** సిర్పూర్(టీ) మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు ఆదేశానుసారం బిజెపి మండల అధ్యక్షురాలు లావణ్య ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. మండలంలో ఆరుగురికి సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల అశోక్ ఎలుమల శంకర్ మహేష్ బాలాజీ మారుతి మహేష్ యాదవ్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు



**ఉద్యమ కెరటం, వాంకిడి:** రోజురోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై ప్రశాంత్, ఏఎస్సై పోశెట్టి అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వాంకిడి పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే గ్రామీణ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో చలివేంద్రాం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్యలున్నా పోలీసుస్టేషన్‌లో లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అఖిల భారత మాలి మహా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్నులే నారాయణ



ఉద్యమ కెరటం, వాంకిడి : సామాజిక సంస్కర్త, విద్యావేత్త , కుల వివక్ష , లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు రేపు(శుక్రవారం) రాష్ట్రంలోని గ్రామ గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని అఖిల భారత మాలి మహా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్నులే నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మాలి కుల బంధువులు ముందుకు వచ్చి చేసిన త్యాగాలను ప్రపంచానికి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో, మండల స్థాయి, గ్రామ గ్రామాలలో పులి జయంతి వేడుకలు జరుపుకోవాలని కోరారు.



## డీఎండబ్ల్యూఓకు సన్మానం

ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా డీఎండబ్ల్యూఓ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ నదిమ్ ఖుద్దూసి కు బుధవారం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఉబైద్ బిన్ యహియా ( తారిక్ ), సభ్యులు మీర్ సాబిర్ అలీ హష్మీ, అబ్దుల్ ముబాషీర్, ఎజాజ్ హైదర్, ముస్తఖీం, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మల్లమారి భార్గవి - గణేశ్ ఇంట్లో వారి కుటుంబసభ్యులతో కలిసి బుధవారం మధ్యాహ్న భోజనం చేసిన మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.




## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**ఉద్యమ కెరటం, వాంకిడి :** మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం 91 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సంక్షేమమే పథకం కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ జాబోరే పెంటూ, మాజీ సర్పంచ్ బండే తుకారాం, బంబార మాజీ సర్పంచ్ అయ్యుబ్, సారండీ మాజీ సర్పంచ్ దుర్గం కమలాకర్, తాసిల్దార్ రియాజ్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ శ్రావణ్ కుమార్ , ఆర్ ఐ, మాజిత్, లబ్ధిదారులు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు కట్టుదిట్టమైన భద్రత

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కొరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం నెల వారి తనిఖీలు భాగంగా జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదాము, రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి సి. సి. కెమెరాల ద్వారా 24 గంటలపాటు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సునీల్, నాయక్ తహసిల్దార్ శ్యామ్ లాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్స్‌అందించాలి



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్స్ అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత భవన సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు విద్యుత్ మూత్రశాలను వంటశాలలో భోజనశాలలు ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని మే నెల 20 తేదీలోగా దుస్తులు సిద్ధం చేసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన దుస్తుల తయారీ కొరకు కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థుల దుస్తులు తయారీ కొరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు అవకాశం కల్పించడం జరిగింది తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులకు దుస్తులు తయారు చేసేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుంది అని కొన్ని ప్రాంతాల్లో కుట్టు మిషన్లు కూడా అందించడం జరిగింది ఈ మేరకు సంఘాల సభ్యులు దుస్తులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఒక జత దుస్తులకు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుంది తెలిపారు. జిల్లాలోని మందమర్రి



పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని ఏజెన్సీ ప్రాంతాలు అవడంతో ఆసక్తి గల షెడ్యూల్ తెగలకు చెందిన స్వయం సహాయక సంఘ సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అమ్మఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధించి పూర్తి అయిన ఎం బి రికార్డులు సమర్పించి వాటికి బిల్లులు చెల్లించడం జరిగిందని ఇంకా మిగిలిన ప్రాంతాలలో పనుల ను త్వరగా పూర్తిచేసి రికార్డు సమర్పించాలని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు హైదరాబాదులో శిక్షణ సంబంధించి గ్రూప్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లకు వరాలు సగటు మనిషి జేబుకు చిల్లులు

### సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి



**ఉద్యమ కెరటం,మంచిర్యాల:** కేంద్రం సగటు మనిషికి పెట్రోల్ గ్యాస్‌పై ధరలు పెంచి జేబుకు చిల్లు పెడుతున్నదని, కార్పొరేటర్లకు రుణమాఫీ చేసి వరాల జల్లులు కురిపిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. బుధవారం చెన్నూర్ మండల కేంద్రంలో ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్పొరేటర్లకు 16 లక్షల 30 వేల కోట్లు మాఫీ చేసి ఆ డబ్బులు రికవరీ చేయడం కోసం గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్ ధరలు పెంచి భారం వేస్తూ సామాన్య ప్రజలను పీడిస్తున్నదన్నారు. కేంద్రంలో మోడీ అమిత్ షా పేదల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినాక పేదవారిపై అధిక భారం వేస్తూ ప్రభుత్వ ఖజానా నింపి అదాని అంబానీ లాంటి వారి కోసమే పథకం తెచ్చి ప్రణాళిక సిద్ధం చేసి దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయాన్ని పక్కదారి పట్టించి మతోన్మాద శక్తిగా మారి మత విద్వేషాలు పెంచుతున్నారన్నారు. సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని లేనిచో పార్టీ జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోడంకి చందు, శ్యామల, ఉమారాణి, సీడం సమ్మక్క,బోన్ల సరిత, నాగజ్యోతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ‘రాజీవ్ యువ వికాసం’ను మైనార్టీలు వినియోగించుకోవాలి

### మైనార్టీ వెల్ఫేర్‌ఆఫీసర్ అబ్దుల్ నదీమ్ ఖుద్దుసి

**ఉద్యమ కెరటం, అసిఫాబాద్ :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హత గల మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ నదీమ్ ఖుద్దుసి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన కేంద్రాలలో సంబంధిత ధ్రువపత్రాల నకలు ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 50 వేల రూపాయల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం 100 శాతం రాయితీ, 50 వేల రూపాయల నుంచి 1 లక్ష రూపాయల వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుండి 4 లక్షల రూపాయల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం రాయితీని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీ లోగా మండలాలలోని ప్రజాపాలన కేంద్రాలలో దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కోనరావుపేట:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు అన్నారు. బీజేపీ కోనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ క్రియాశీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు హాజరై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు ఆసరీ దేవరాజు, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేశ్ గౌడ్, సీనియర్ నాయకులు జవాజి తిరుపతి, బీజేపీ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్, తీగల రవీందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల పతాధికారులు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com





# ధోని ఐపీఎల్ నుంచి రిటైర్ కానున్నాడా?

మహేంద్ర సింగ్ ధోని అన్ని పార్మట్ క్రికెట్ టోర్నీల నుంచి నిష్క్రమించాడు. ఇప్పుడిక అతనికి మిగిలింది ఐపీఎల్ మాత్రమే. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెన్నంటిగా, కుడిభుజంగా ఉంటూ వస్తున్న ఎంఎస్ ధోని ఎప్పుడు సడెన్ సర్‌ప్రైజ్ ఇస్తాడో తెలియని పరిస్థితి. రిటైర్మెంట్ ఆలోచన లేదన చెబుతున్నా ఆకస్మిక నిర్ణయాలు అతనికి కొత్త కాదు.టీమ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఒక్కొక్క క్రికెట్ ఫార్మట్ నుంచి వైదొలగిన విధానం అందర్నీ ఆశ్చర్య పరుస్తూనే సాగింది. కెప్టెన్ గా మంచి కెరీర్ కొనసాగుతుండగానే 2014 డిసెంబర్ నెలలో టెస్ట్ ఫార్మట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ తరువాత 2020 ఆగస్టు 15న వన్డే, టీ20 ఫార్మట్‌కు గుడ్ బై చెప్పి అందరికీ షాక్ ఇచ్చాడు. వన్డే, టీ20 ఫార్మట్‌కు వీడ్కోలు పలకడం మాత్రం నిజంగా అందరికీ షాక్ ఇచ్చింది. అప్పట్నించి చెన్నై ఐపీఎల్ టీమ్ తరపున ఆడుతూనే ఉన్నాడు. ఐదేళ్లుగా మరో నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికీ తనలో ఆడే సత్తా, కీపింగ్ సామర్థ్యం ఉందని నిరూపిస్తూనే ఉన్నాడు. మూడేళ్ల క్రితం మాత్రం ఐపీఎల్ ఫ్రాంచైజీ కెప్టెన్సీ వదులుకున్నాడు. ఇప్పటికీ 43 ఏళ్ల వయస్సులో బ్యాటింగ్ పరంగా రాణించలేకున్నా కీపింగ్‌లో తనకెవరూ సాటిలేరని నిరూపిస్తున్నాడు. ఎంతకాలం ఇంకా కొనసాగుతాడంటే సీఎస్కే టీమ్ ఉన్నంతవరకూ అని చెప్పేవాళు న్నారు. సీఎస్కే యాజమాన్యం ధోనీని తప్పించే సాహసం చేయదనేది చాలా మంది నమ్మకం. ఐపీఎల్ టోర్నీలో అత్యంత పెద్ద వయస్సు కలిగిన ఆటగాడు ధోనీ మాత్రమే. అందుకే అందరి దృష్టి ఎప్పుడూ ధోనీపై ఉంటుంది.

అందరూ ఆతని రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్న తరుణంలో స్వయంగా ధోనీ స్పందించాడు. ఇప్పట్లో తన రిటైర్మెంట్ లేదని చెప్పేశాడు. తానిక ఐపీఎల్ ఆడాలా వద్దా అనేది నిర్ణయించుకునేందుకు మరో 10 నెలల సమయం ఉందని చెప్పాడు. జూలైతో 44వ ఏట అడుగుపెట్టనున్న తాను తన శరీరం ఎలా సహకరిస్తే అలా చేస్తానన్నాడు. అయితే ఎంత కూల్‌గా ఆడతాడో అతని నిర్ణయాలు కూడా అంతే కూల్‌గా ఉంటాయి. అందుకే ఐపీఎల్ రిటైర్మెంట్ ప్రకటన ఎప్పుడు ఉంటుందనేది అందరికీ ఆసక్తిగానే మారింది.

# రిటైర్మెంట్ పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి

### ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ



ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిథ్యం వహించాడు.



### గడగడలాడించిన గుజరాత్!
### రాజస్థాన్ రాయల్స్‌పైగుజరాత్ టైటాన్స్ ఘన విజయం
### 58 పరుగుల తేడాతో విజయం సాధించిన గిల్ సేన
### మూడో ఓటమిని మూటగట్టుకున్న రాజస్థాన్ రాయల్స్



## హై స్కోరింగ్ మ్యాచ్‌లో

# రాజస్థాన్ చిత్తు చిత్తు..

ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ వరుస విజయాలకు బ్రేక్ పడింది. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలయింది. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో విఫలమైన రాయల్స్ ఈ సీజన్‌లో మూడో ఓటమిని మూటగట్టుకున్నారు. హౌం గ్రౌండ్‌లో గుజరాత్ టైటాన్స్ ఎలక్ట్రిఫయింగ్ పర్ఫార్మెన్స్‌తో విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులకే ఆలౌట్ కావడంతో రాజస్థాన్ రాయల్స్ 58 పరుగుల తేడాతో విజయం సాధించింది.

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ పోరాడినప్పటికీ గుజరాత్‌నే విజయం వరించింది. ఆఖర్లో షిమ్రోన్ హెట్మెయర్ మెరుపులు మెరిపించినా అప్పటికే పరిస్థితి చేజారిపోయింది. యశస్వి జైస్వాల్, నితీష్ రాణా, ధ్రువ్ జురెల్ సింగిల్ డిజిట్‌కే వికెట్లు కోల్పోయారు. రియాన్ పరాగ్ దురదృష్టవశాత్తు వికెట్ కోల్పోవడంతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి తప్పలేదు. యశస్వి జైస్వాల్ ఏడు బంతుల్లో ఆరు పరుగులు చేసి అవుటవగా, ఆ వెంటనే వచ్చిన నితీష్ రాణాని కేవలం ఒక్క పరుగుకే మహమ్మద్ సిరాజ్ అవుట్ చేశాడు. రియాన్ పరాగ్ 14 బంతుల్లో ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 26 పరుగులు, ధృవ్ జురెల్ 4 బంతుల్లో ఐదు పరుగులు చేసి అవుటయ్యాడు. కెప్టెన్ సంజూ శాంసన్ 28 బంతుల్లో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 41 పరుగులు చేసి థర్డ్ మ్యాన్‌కి క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఇంపాక్ట్ ప్లేయర్ శుభమ్ దుబె 3 బంతుల్లో కేవలం ఒక్క పరుగే చేయగా, జోఫ్రా ఆర్చర్ నాలుగు బంతుల్లో నాలుగు పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టారు.

### హెట్మెయర్ హాఫ్ సెంచరీ

షిమ్రోన్ హెట్మెయర్ ఒంటరి పోరాటంతో ఆఖరి వరకూ పోరాడాడు. వీలు చిక్కినప్పుడు బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. రన్‌రేట్ తగ్గకుండా తక్కువ మార్జిన్‌తో మ్యాచ్‌ను గెలిపించే ప్రయత్నం చేశాడు. ఫోర్లు, సిక్సర్లతో 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన హెట్మెయర్ 32 బంతుల్లో 52 పరుగులు చేసి అవుటయ్యాడు.

తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ జట్టు 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు భారీ లక్ష్య ఛేదనలో విఫలమై 159 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో గుజరాత్ టైటాన్స్ జట్టు 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో గుజరాత్ ఐదు మ్యాచ్‌లలో నాలుగో విజయాన్ని సొంతం చేసుకోగా, రాజస్థాన్ రాయల్స్ మూడో ఓటమిని మూటగట్టుకుంది.

# ఒక్క రియాక్షన్‌తో..
## నేషనల్ క్రష్‌గా మారిన బ్యూటీ!

### వైరల్ అవుతున్న సీఎస్కే ఫ్యాన్ గర్ల్ క్యాప్చర్

ఐపీఎల్ మ్యాచ్‌లు సీరియస్‌గా జరుగుతుండగా.. కెమెరామెన్ అక్కడి ఆడియన్స్ భావోద్వేగాలు క్యాచ్ చేస్తూ ఉంటారు. అలా రీసెంట్?గా ఓ సీఎస్కే ఫ్యాన్ గర్ల్‌ని క్యాప్చర్ చేశాడు. ఆ వీడియోలో ఆమె ఎక్స్‌ప్రెషన్‌ని చూసిన నెటిజన్లు వీడియోని తెగ వైరల్ చేసేశారు. అది ఆమెకు ఎంత రీచ్?ని తెచ్చిందంటే.. 500 మంది ఫాలోవర్లు కూడా ఉండని ఆమె ఇన్?స్టాగ్రామ్ లక్షల ఫాలోవర్స్?తో నిండిపోయింది. రోజురోజుకు ఆమెకు ఫాలోవర్లు పెరుగుతూనే ఉన్నారు. రీసెంట్‌గా సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్?లో మహేంద్ర సింగ్ ధోని అవుట్ అయినప్పుడు ఓ అమ్మాయి సీఎస్కే జర్సీలో స్పందించిన తీరు కెమెరామెన్ కంటికి చిక్కింది. అది అలా టెలికాస్ట్ అయ్యిందో లేదో.. వెంటనే ఆమె వీడియోను క్రికెట్? అభిమానులు నెటిజన్లు తెగ షేర్ చేసేశారు. ఈ వైరల్ అమ్మాయి పేరు ఆర్యప్రియ భూయాన్. గౌహతికి చెందిన ఈ 19 ఏళ్ల అమ్మాయి.. ఒక్క వీడియోతో సెలబ్రెటీ స్టైల్?లో ఫాలోవర్లను సొంతం చేసుకుంది. మ్యాచ్ జరిగి రోజులు గడుస్తున్నా.. ఆమెకు ఫాలోవర్ల సంఖ్య ఎక్కడా ఆగట్లేదు. సీఎస్కే ఫ్యాన్ గర్ల్? ఆర్యప్రియ భూయాన్?కి ధోని అంటే చాలా ఇష్టమని ఆమె ఇన్?స్టా చూస్తే తెలుస్తుంది. తాజాగా సీఎస్కే అభిమానులపై, ధోనిని ట్రోల్ చేయడంపై ఓ స్టోరి కూడా పెట్టింది. ఆర్యప్రియ సోషల్ మీడియాలో పెద్ద యాక్టివ్?గా ఉండదని ఆమె ఇన్?స్టా చూస్తే



అర్థమవుతుంది. ఎందుకంటే ఆమె %జీబశ్రీఎ% 8, 2023 నుంచి ఇప్పటివరకు కేవలం 12 పోస్టులే చేసింది. ట్రావెలింగ్?కి సంబంధించిన ఫోటోలు మాత్రమే దానిలో ఉన్నాయి. అయినా సరే ఆమెకు ఫాలోవర్లలో క్రేజ్? మాత్రం తగ్గడం లేదు. ఆమె గురించి పాజిటివ్?గా కొందరు మీమ్స్ వేస్తుంటే మరికొందరు దానిని కాస్త నెగిటివ్?గా ట్రోల్? చేస్తున్నారు. సీఎస్కే ఫ్యాన్ గర్ల్.. మ్యారేజ్ మెటీరియల్ మావా అంటూ కొందరు మీమ్స్ వేస్తున్నారు. క్రష్ లిస్ట్?లో పెట్టేద్దామంటూ మరికొందరు పోస్ట్?లు, వీడియోలు పెడుతున్నారు. మరికొందరేమో.. ఒక్క వీడియోతో లక్షల ఫాలోవర్లు ఏంట్రా బాబు అంటూ వీడియోలు చేస్తున్నారు. ఆమెను ఇమిటేట్ చేస్తూ.. నాకు కూడా ఫాలోవర్లు వస్తారా అని పోస్టులు పెడుతున్నారు. ఆ మధ్య కుంభమేళాకు వెళ్లి పుణ్యం తెచ్చుకోండిరా అంటే.. సోషల్ మీడియాలో పూసలు అమ్ముకునే మోనాలిసాను ఫేమస్ చేశారు. ఇప్పుడేమో ఈమెను ఫేమస్ చేశారంటూ.. ఇంత కక్కుర్తితో ఉన్నారేంట్రా అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. ఎంతో కష్టపడి మేము కంటెంట్?లు చేస్తున్నా ఫాలోవర్లు రావట్లేదు.. ఒక్క వైరల్ వీడియోతో లక్షల్లో ఫాలోవర్స్ ఎలా వస్తున్నారంటూ షాక్ అవుతూ వీడియోలు పోస్ట్? చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరూ ఎప్పుడు స్టార్ అవుతారో చెప్పలేము. ఒక్క వీడియో లేదా ఆడియో చాలు వారికి ఫాలోవర్లను పెంచడానికి.. ట్రోల్స్ చేయడానికి. సీఎస్కే మ్యాచ్?లో ఆర్యప్రియకు స్టార్?డమ్? వచ్చింది. అలాగే ఒక్క ఆడియోతో అలేఖ్య చిట్టి పికిల్స్?పై ట్రోలింగ్స్ వచ్చాయి. సోషల్ మీడియాతో లాభాలు చూడొచ్చు.. నష్టాలు చూడొచ్చు అనేవాటికి ఇవే నిదర్శనం.

# మ్యాక్స్ వెల్ కు జరిమానా..

పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ దేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది.

## సొంత గడ్డపై పంజాబ్ కింగ్స్ విజయం

ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. సొంతగడ్డపై పంజాబ్ కింగ్స్ సత్తా చాటింది. 220 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్ ఆరంభించిన చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులకే పరిమితమైంది. డేవాన్ కాన్వే(69 రిటైర్డ్ అవుట్), శివమ్ దూబె 42, రచిన్ రవీంద్ర 36, ధోనీ 27 పరుగులు బాదాడు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, మ్యాక్స్‌వెల్, ఠాకూర్ చెరో ఒక వికెట్ తీశారు. అంతకుముందు, టాస్? గెలిచి పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల కోల్పోయి 219 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (103బీ 42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో విధ్వంసం సృష్టించాడు. మెరుపు షాట్లతో చెలరేగి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ శశాంక్ సింగ్ (52లిబీ 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ బాదాడు. ఎనిమిదో స్థానంలో వచ్చిన మార్కో యాన్సెస్ (34లిబీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపు షాట్లతో చెన్నై బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ డకౌట్ కాగా.. తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (9), స్టొయినిస్ (4), నేహల్ వధేరా (9), మ్యాక్స్‌వెల్ (1) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, అశ్విన్ 2, నూర్ అహ్మద్, ముకేశ్ చౌదరి చెరో వికెట్ తీశారు.

### ప్రియాంశ్ ఆర్య విధ్వంసం

చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంశ్ ఆర్య ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. నాలుగో మ్యాచ్‌లోనూ సెంచరీ బాదేసి అందరినీ ఆకట్టుకున్నాడు. మతీశా పథిరాన, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా వంటి బౌలింగ్‌లో సిక్స్‌ల వర్షం కురిపించాడు.కేవలం 39 బంతుల్లోనే తన తొలి ఐపీఎల్ సెంచరీని ప్రియాంశ్ అందుకున్నాడు. ఓవ రాల్‌గా 42 బంతులు ఎదుర్కొన్న ఢిల్లీ క్రికెటర్, 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆర్య పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించు కున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రికార్డును ఆర్య సమం చేశాడు. హెడ్ కూడా ఐపీఎల్ 2024లో ఆర్సీబీపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో క్రిస్ గేల్(30 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యూసఫ్ పఠాన్(37), మిల్లర్(38) ఉన్నారు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు షాన్ మార్ష్(58) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో మార్ష్ రికార్డును ఆర్య బ్రేక్ చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆర్య రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జై సూర్య పేరిట ఉండేది. జైసూర్య ముంబయి ఇండియన్స్ తరపున సీఎస్‌కేపై 40 బంతుల్లో సెంచరీ చేశాడు. తాజా మ్యాచ్‌తో జైసూర్యను ఆర్య అధిగమించాడు 2001 జనవరిలో ఢిల్లీలో జన్మించాడు ప్రియాన్ష్ ఆర్య.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY






# అవును.. నేను ఒంటరినే



- తమన్నా

అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిం దే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజ య్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందు లోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉ పయో గించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుం టున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది.



### వరుస ఫెయిల్యూర్స్‌తో

# కావ్య సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేక పోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చింది ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-ట్రైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరో గా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.

### లెనిన్‌గా వస్తోన్న

# అక్కినేని అఖిల్



అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు- సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు



# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో

### 22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.




## అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచినా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నా రు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.